PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 175 | 30 బుధవారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

**విలేకరులు కావలెను.**

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



(ప్రజా సీమ) :

ఉదయగిరి వేదికగా రూ.11,085 కోట్ల పల్లెపండుగ 3.0కు శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పనులు ప్రారంభించారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. 'పల్లెల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడేలా, ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించేలా సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రహదారులు, తాగు నీరు, వ్యవసాయం, ఉపాధి, పరిశుభ్రత, మౌలిక వసతులతోపాటు పర్యాటక రంగానికీ ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చే లక్ష్యంతో 'పల్లె పండుగ 3.0'కు శ్రీకారం చుట్టామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. పల్లె బలపడితేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుందనే సంకల్పంతో ప్రతి పల్లెను అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరిలో పల్లెపండుగ 3.0 కార్యక్రమం ద్వారా 11,085 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు తో కలసి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

...మిగతా 2 లో...

## వైసీపీ ఐదేళ్ల కంటే.. ఈ రెండేళ్లలోనే
# పదింతల రోడ్ల నిర్మాణం

- పల్లె పండుగ 1.0, 2.0తో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులు
- 100 రెట్లు ఎక్కువగా మినీ గోకులాలు
- సొంతంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకునే స్థాయికి పంచాయతీలను తీసుకొచ్చాం
- ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 6,500 కి.మీ. సీసీ రోడ్ల నిర్మాణం
- అడవి తల్లిబాటలో 1,500 కి.మీ.కు పైగా రహదారుల నిర్మాణం
- గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ 3.0
- పల్లె పండుగ 3.0లో 6 వేల కి.మీ. సీసీ రోడ్లు, 9,500 కి.మీ. బీటీ రోడ్లు
- 22,500 మినీ గోకులాలు.. 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలు



నాతో పెట్టుకుంటే ఆధారాలు
# బయట ఎడతా.

కేటీఆర్‌కు కవిత స్ట్రాంగ్ వార్నింగ్

- కేటీఆర్ వ్యాఖ్యలపై టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆగ్రహం
- కేసీఆర్‌పై పార్టీ వైఫల్యాలు నెడుతున్నారంటూ విమర్శలు
- కేటీఆర్ తీరు పార్టీ వ్యతిరేకం కాదా అంటూ నిలదీత
- ఫామ్‌హౌస్‌లు, క్విడ్ ప్రో కోపై ఆరోపణలు
- రైతు, మహిళ పట్ల వ్యాఖ్యలపై కేటీఆర్‌పై విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ ఎస్) చీఫ్ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యలను కేసీఆర్‌పై మోపుతున్నారని ఎస్‌లో ఉన్నప్పుడు ఓ అవినీతి వ్యక్తిని విమర్శిస్తే కొన్ని గంటల్లోనే సస్పెండ్ చేశారని కవిత పేర్కొన్నారు. అలాంటిది ఇప్పుడు అదే వ్యక్తితో కలిసి ఉంటూ, కేసీఆర్ తీరుతోనే పార్టీకి నష్టం జరిగిందని బహిరంగంగా వ్యాఖ్యానించడం పార్టీ వ్యతిరేక చర్య కాదా అని ప్రశ్నించారు.

...మిగతా 2 లో...



# సైబర్ స్టాకింగ్ పెరిగింది..

మహిళలు అప్రమత్తంగా ఉండాలి: ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్

సాంకేతికత వాడకంతో సైబర్ స్టాకింగ్ పెరిగిందన్న ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్

ఆన్‌లైన్ వేధింపులకు గురైతే కుటుంబసభ్యులకు చెప్పాలని మహిళలకు సూచన

హెల్ప్‌లైన్ నెంబర్లు 181, 112, 1930 గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి

గాహన సదస్సులో ఆమె మాట్లాడారు.సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ద్వారా వేధించడం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటివి పెరిగాయని శైలజ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నంబర్‌ను బ్లాక్ చేసినా కొత్త నంబర్ల నుంచి పదేపదే కాల్స్ లేదా మెసేజ్‌లు రావడం కూడా స్టాకింగ్ కిందకే వస్తుందని వివరించారు. అపరిచితుల నుంచి వచ్చే బహుమతులు, తమ ఫొటోలతో సృష్టించిన నకిలీ సోషల్ మీడియా ప్రొఫైళ్లు, వ్యక్తిగత ఫొటోల దుర్వినియోగంపై జాగ్రత్తగా మహిళా పోలీసు అధికారిని కోరే హక్కు, జీరో ఎఫ్ఐఆర్ ప్రాముఖ్యత గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు. వీటితో పాటు మానసిక ధైర్యం కూడా చాలా అవసరమన్నారు.

# ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించడమే లక్ష్యం

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయమే శిరోధార్యం
- మదనపల్లి మున్సిపల్ చైర్మన్‌గా పదవిపై ఆసక్తి
- జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లాలో అత్యంత కీలకమైన మదనపల్లి మున్సిపల్ ఛైర్మన్ పదవికి సంబంధించి రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్న నేపథ్యంలో జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తన అభిప్రాయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాకు అవకాశం కల్పిస్తే మదనపల్లి మున్సిపల్ ఛైర్మన్‌గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.పార్టీ అధినాయకత్వం తీసుకునే నిర్ణయాన్ని గౌరవిస్తూ,పార్టీ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.మదనపల్లి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు,తాగునీరు,పారిశుధ్యం,రహదారుల అభివృద్ధి,ట్రాఫిక్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలతో సమన్వయం చేసుకుంటూ జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.పదవిని ఆశించడం కంటే ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.మదనపల్లి పట్టణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ,పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని శ్రీరామ రామాంజనేయులు తెలిపారు.కాగా సేవాగుణం కలిగి ఉండడం,కూటమి పార్టీల నేతలతో సన్నిహిత సంబంధాలు తదితర అంశాలు ఆయనకు సానుకూలంగా మారనున్నాయి.



## మహిళా ఎమ్మెల్యేలతో దురుసు ప్రవర్తన: ఆ పోలీసులను గుర్తించాలన్న తెలంగాణ హైకోర్టు

2 లో

- దురుసుగా ప్రవర్తించిన పోలీసులను గుర్తించాలని డీజీపీకి హైకోర్టు ఆదేశం
- సంబంధిత పోలీసుల వివరాలను స్పీకర్‌కు సమర్పించాలని సూచన
- వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉందని వ్యాఖ్యానించిన కోర్టు



# దేవుడి పేరుతో రాజకీయాలు వద్దు

ప్రతి ఒక్కరి విశ్వాసాలను గౌరవించడం మన సంస్కృతి అని వ్యాఖ్య

- దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్న పొన్నం
- ఆలయాల అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టీకరణ



రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడి పేరును వాడుకోవడం సరికాదని, అది ఎవరికీ మేలు చేయదని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

...మిగతా 2 లో...

# సౌత్ ఇండియా సదస్సు కోసం కేరళలోని కొచ్చికి మంత్రి లోకేశ్

ఏపీ ప్రగతి పథంపై సదస్సులో కీలక ప్రసంగం చేయనున్న లోకేశ్

పాలన, విద్య, ఉపాధి అవకాశాలపై చర్చించనున్నట్లు వెల్లడి

కొచ్చిలో తెలుగు ప్రజల నుంచి ఘనస్వాగతం లభించిందన్న మంత్రి

రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం

ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ కేరళలోని కొచ్చి చేరుకున్నారు. కొచ్చి వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'ఇండియా టుడే సౌత్ ఇండియా సమ్మిట్'లో పాల్గొనేందుకు ఆయన అక్కడికి వచ్చారు. ఈ సదస్సులో ఆయన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రగతి ప్రస్థానంపై కీలక ప్రసంగం భివృద్ధి ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అమలు చేస్తు కొచ్చిలో లోకేశ్ కు స్వాగతం పలికిన వారిలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ కూడా ఉన్నారు.దక్షిణాది రాష్ట్రాలకు చెందిన రాజకీయ, పారిశ్రామిక, విద్యా రంగ నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ విధానాలను, అభివృద్ధి నమూనాను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు ఇది ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. ఈ సదస్సులో మంత్రి లోకేశ్ ప్రసంగంపై రాష్ట్రంలోని రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



ప్రజాసమ

# రాముడు-శివుడిపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్.. జాతీయ రాజకీయాల్లో దుమారం

మొదటిపేజీ తరువాయి

"మేం ద్రావిడులం. ఇక్కడి (ఉత్తర భారతదేశం) ప్రజలు ఆర్యులు. మేం శివ భక్తులం, ఇక్కడి ప్రజలు శ్రీరాముడి భక్తులు. బీజేపీ రాముడిని దొంగిలించింది. అది ఒక భావోద్వేగం. మోదీ గారు 'హర హర మహాదేవ్' అని ఎందుకు అనరు? బీజేపీ నేతలు వేదికపై ఆ నినాదం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా? వాళ్లు కేవలం 'జై శ్రీరామ్' అంటారు. మేం 'హర హర మహాదేవ్' అంటే వారికి నచ్చదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. శివుడిని 'పేదల దేవుడు' అని, రాముడిని 'ధనవంతుల దేవుడు' అని అభివర్ణించిన ఆయన, ఇద్దరు దేవుళ్లను ప్రజలు ఆరాధిస్తారని కూడా స్పష్టం చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు, సామాజిక గుర్తింపుల మధ్య విస్తృతమైన తేడాలు ఉన్నాయనే వాదనకు బలం చేకూర్చే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తీవ్రంగా స్పందించిన బీజేపీ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే హిందువులను విభజించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. "రాహుల్ గాంధీ సూచనల మేరకు, హిందువులను విభజించడానికి కొత్త మార్గం కనుగొనే ప్రయత్నంలో భాగంగానే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు" అని ప్రదీప్ భండారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీని 'ఆధునిక ముస్లిం లీగ్ కాంగ్రెస్' అని అభివర్ణించిన ఆయన, రాముడు, శివుడి అనుచరుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ఫలించవని హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అనేక మతపరమైన, ఆలయ సంబంధిత కార్యక్రమాలను వ్యతిరేకించిందని ఆయన గుర్తుచేశారు. "సోమనాథ్ ఆలయ నిర్మాణాన్ని, కాశీ విశ్వనాథ్ ధామ్ కారిడార్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించిన విషయం దేశం మరిచిపోలేదు. 2018లో 'హర హర మహాదేవ్' అని నినదించినందుకు ముగ్గురు పార్టీ కార్యకర్తలను సస్పెండ్ చేసింది" అని భండారీ ఆరోపించారు. బీజేపీ నేతలు 'హర హర మహాదేవ్' అని నినదించరన్న రేవంత్ వాదనను ఆయన తోసిపుచ్చారు. "ప్రధాని మోదీ 'జై శ్రీరామ్'తో పాటు 'హర హర మహాదేవ్' అని కూడా నినదించే ఏకైక ప్రధానమంత్రి. లంకకు వెళ్లే ముందు శ్రీరాముడు స్వయంగా మహాదేవుడికి పూజలు చేశాడని రామాయణంలోని లంకాకాండలో ఉంది. ఓటు బ్యాంకు రాజకీయాలు చేసేవారికి ఈ విషయం కూడా తెలియదు" అని ఆయన ఎద్దేవా చేశారు. మొత్తంగా రేవంత్ వ్యాఖ్యలు బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధానికి దారితీశాయి.

## ఎన్నికల 'మ్యాచ్ ఫిక్సింగ్'..

### ప్రధాని మోదీ రాజీనామా చేయాలి: కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ప్రక్రియలో భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) డిమాండ్ చేసింది. మంగళవారం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానాన్ని ఆమోదించారు. దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియను ప్రధాని, ఎన్నికల సంఘం మధ్య జరుగుతున్న 'మ్యాచ్ ఫిక్సింగ్'గా కాంగ్రెస్ అభివర్ణించింది. ప్రధాని, హోంమంత్రి తరఫున ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించింది. సీఈసీని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిలిపివేయాలని తీర్మానంలో పేర్కొంది. జాబితా నుంచి అన్యాయంగా తొలగించిన 13.30 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో దాదాపు 25 నిమిషాల పాటు ప్రసంగించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ కేవలం ప్రతిపక్షం మాత్రమే కాదని, అది ఒక 'ప్రతిఘటన' పార్టీ అని స్పష్టం చేశారు. ఓటు హక్కు పునరుద్ధరణ కోసం తాము చేసే పోరాటం స్వాతంత్ర్య సంగ్రామంతో సమానమని తీర్మానంలో ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం తన స్వతంత్ర ప్రతిపత్తిని తిరిగి పొందే వరకు పార్లమెంటు, న్యాయస్థానాలు, వీధుల్లో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మహిళా ఎమ్మెల్యేలతో దురుసు ప్రవర్తన: ఆ పోలీసులను గుర్తించాలన్న తెలంగాణ హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 7న అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని రాష్ట్ర డీజీపీని హైకోర్టు ఆదేశించింది. మంగళవారం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆ అధికారుల వివరాలను సేకరించి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సమర్పించాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు సూచించింది. సెప్టెంబర్ 7న అసెంబ్లీ వర్షాకాల సమావేశాల మొదటి రోజున ఈ ఘటన చోటుచేసుకుంది. నల్ల టీ-షర్టులు ధరించి నిరసన తెలిపేందుకు వెళుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, ఎమ్మెల్యేలకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ ఘటనలో తమ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, బాధ్యులైన అధికారులపై అసెంబ్లీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉంటుందని స్పష్టం చేసింది. ఒక మహిళా ఎమ్మెల్యే చీర లాగారని, మాజీ హోంమంత్రిగా పనిచేసిన మరో మహిళా ఎమ్మెల్యేను మెడ పట్టుకుని నెట్టారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ్యులను అసెంబ్లీలోకి వెళ్లకుండా నిలువరించే హక్కు పోలీసులకు లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాల్సింది స్పీకర్ మాత్రమేనని సెప్టెంబర్ 8నే హైకోర్టు తేల్చి చెప్పిన విషయం విదితమే. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు ఎమ్మెల్యేలపై కేసులు నమోదయ్యాయి. అయితే, తాము ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసులు నమోదు చేయలేదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌తో పాటు గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేసింది.

## ఉగ్రవాదంపై రెడ్ లైన్ గీశాం

### అమెరికాకు జైశంకర్ గట్టి సంకేతం

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదం విషయంలో భారత్ ఒక 'రెడ్ లైన్' గీసుకుందని, ఈ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఉన్నత స్థాయి సమావేశాల అనంతరం న్యూయార్క్‌లో 'ఏషియా సొసైటీ' నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ ప్రసంగించారు. దశాబ్దాలుగా ఒక పొరుగు దేశం ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా మార్చుకుని భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోందని, పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే ఆయన దుయ్యబట్టారు. "అత్యంత కీలకమైన ఉగ్రవాద సమస్యపై మా భాగస్వామ్య దేశాల నుంచి సరైన అవగాహన, సానుభూతి లభించకపోతే, అది కచ్చితంగా ఇబ్బందులకు దారితీస్తుంది. మా ప్రాథమిక ఆందోళనలను విస్మరిస్తే, సంబంధాలపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. భారత్-అమెరికా సంబంధాలను ప్రభావితం చేసే అంశాల్లో వాణిజ్య, టారిఫ్ వివాదాలతో పాటు ఉగ్రవాదం కూడా ప్రధానమైనదని జైశంకర్ వివరించారు. ప్రస్తుత అమెరికా ప్రభుత్వం పాకిస్థాన్ పట్ల సానుకూల ధోరణితో వ్యవహరిస్తున్న తరుణంలో జైశంకర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భారత్-అమెరికా బంధం భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నప్పటికీ, పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో వాస్తవిక దృక్పథంతో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పొరుగు దేశం నుంచే మద్దతు అందుతోందని నిరూపించేందుకు భారత్ పదేపదే తగిన ఆధారాలను సమర్పించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

## కేటీఆర్‌కు సిరిసిల్లలో రేపు సినిమా చూపిస్తాం: చామల కిరణ్ కుమార్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు రాకముందే తనపై ఉన్న ఆరోపణలను బయటపెట్టాలని కేటీఆర్ సవాల్ చేయడంపై చామల తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రిని సవాల్ చేసే స్థాయి కేటీఆర్‌కు లేదని, ఆయన కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమేనని అన్నారు. సిరిసిల్ల ప్రజల ముందే కేటీఆర్ భూ బాగోతాలను రేవంత్ బయటపెడతారని, ఆయన అసలు స్వరూపం దేశమంతటికీ తెలుస్తుందని అన్నారు. గత తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్లలో నిజమైన అభివృద్ధి జరగలేదని, కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యారని ఆరోపించారు. చిన్న వర్షానికే కలెక్టరేట్ భవనంలోకి వెళ్లలేని పరిస్థితి ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్లలో రూ.175 కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసిందని, సీఎం పర్యటనలో రూ.345.75 కోట్ల పనులకు శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, నేతన్నల కోసం ప్రత్యేక బజార్ వంటి పనులను వివరించారు. మెట్రో, మూసీ ప్రక్షాళన, రీజనల్ రింగ్ రోడ్ వంటి కీలక ప్రాజెక్టులను బీఆర్ఎస్ అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు.

## అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో కొట్టిస్తా: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ తనదైన శైలిలో రాజకీయ ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం వరంగల్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళలతో దేహశుద్ధి చేయిస్తానని ఘాటుగా హెచ్చరించారు. కొంతమంది నేతల తీరుపై కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇష్టానుసారం మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తాం. ఒక్కో మహిళ నలుగురిని కొడుతుంది, జాగ్రత్త. ప్రతిపక్ష నేతలు గాలిలో కత్తులు తిప్పుతున్నారు" అంటూ ఆమె ధ్వజమెత్తారు. కొందరు నేతలు తమ హద్దులు మీరుతున్నారని, అలాంటి వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో పార్టీ అంతర్గత పరిణామాలపైనా ఆమె స్పందించారు. కాంగ్రెస్ నేతలంతా విభేదాలను పక్కన పెట్టి, పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా ఐక్యంగా ఉంటేనే పార్టీ ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఆమె సూచించారు.

## నాతో పెట్టుకుంటే ఆధారాలు బయటపెడతా.. కేటీఆర్‌కు కవిత స్ట్రాంగ్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

పార్టీ అధినేతను, ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలను బహిరంగంగా తప్పుబట్టడం ఏంటని నిలదీశారు. ఫామ్‌హౌస్‌లు, అక్రమంగా ఇచ్చిన అనుమతులు, ఆంధ్రా స్నేహితులకు ఇచ్చిన ప్రయోజనాలు, క్విడ్ ప్రో కో వ్యవహారాలతో బీఆర్ఎస్‌ను పాతాళంలోకి నెట్టింది మీరే అంటూ కేటీఆర్‌పై కవిత ఆరోపణలు చేశారు. ఇటీవల బీఆర్ఎస్ సమావేశంలో ఓ రైతు ఫోన్‌లో మాట్లాడుతుంటే ఆయన భార్యను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. సాయం కోరుతూ వచ్చిన మహిళతోనూ అనుచితంగా మాట్లాడారని మండిపడ్డారు. గణేశ్ నిమజ్జనోత్సవంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఎంతమందిని బతిమాలుకున్నారో గణేశుడికి, వారి అంతరాత్మకు తెలుసని కవిత వ్యాఖ్యానించారు. తాను విషనాగుల మాటలు విని మాట్లాడనని, నిర్దిష్టమైన ఆధారాలతోనే మాట్లాడతానని స్పష్టం చేశారు. తనతో పెట్టుకోవద్దని హెచ్చరిక జారీ చేశారు.

# వైసీపీ ఐదేళ్ల కంటే.. ఈ రెండేళ్లలోనే పదింతల రోడ్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఈ రెండున్నరేళ్లలో పల్లెపండుగ, జలజీవన్ మిషన్ - అమరజీవి జలధార, 15వ ఆర్థిక సంఘం నిధుల సద్వినియోగం, 10 వేలకుపైగా పదోన్నతులు, డి.డి.ఒ. కార్యాలయాల ఏర్పాటు.. ఇలా ఎన్నో సంస్కరణలతో ఒకవైపు గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తూనే, మరోవైపు వ్యవస్థను బలోపేతం చేశాం. ఒకప్పుడు పంచాయతీలు బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని పరిస్థితి నుంచి, ఇప్పుడు తమ గ్రామానికి అవసరమైన పనులను తామే నిర్ణయించుకుని, తమ గ్రామ అభివృద్ధికి తామే ప్రణాళికలు రూపొందించుకునే స్థాయికి పంచాయతీ రాజ్ వ్యవస్థను తీసుకొచ్చాం.

### గత ఐదేళ్ల కంటే రెండేళ్లలోనే పదింతల రోడ్ల నిర్మాణం

గత ప్రభుత్వం ఐదేళ్లలో 880 కి.మీ. సీసీ రోడ్లు నిర్మిస్తే, కూటమి ప్రభుత్వం ద్వారా కేవలం రెండేళ్లలోనే దానికి 10 రెట్లు ఎక్కువగా, దాదాపు 9,000 కి.మీ. సీసీ రోడ్లను పూర్తి చేశాం. గతంలో 304 మినీ గోకులాలు మాత్రమే నిర్మిస్తే, మనం దాదాపు 100 రెట్లు ఎక్కువగా, 30 వేలకు పైగా మినీ గోకులాలను నిర్మించాం. అలాగే, పల్లెపండుగ ద్వారా 13,326 గ్రామ పంచాయతీల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాం. ఇందులో భాగంగా 1 లక్ష 15 వేల పంట కుంటలను నిర్మించడంతోపాటు, 2 లక్షల ఎకరాల్లో పండ్ల తోటలను అభివృద్ధి చేశాం. మరోవైపు, 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. మన కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, ఇతర కాలనీల్లో 6,500 కిలోమీటర్ల సీసీ రోడ్లను ఇప్పటికే పూర్తి చేసింది. గిరిజన గ్రామాలకు రహదారి అనుసంధానాన్ని మరింత మెరుగుపరచేందుకు అడవితల్లిబాట కార్యక్రమం కింద రూ.2,180 కోట్ల వ్యయంతో సుమారు 2,437 కిలోమీటర్ల రహదారులను నిర్మించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఇందులో ఇప్పటికే 1500 కిలోమీటర్లకు పైగా అనుసంధాన రహదారులను నిర్మించాం. అలాగే, ఇప్పటివరకు రోడ్డు అనుసంధానం లేని బంజారా, యానాది, ఎరుకుల గిరిజన ఆవాసాలు ఉన్న ప్రాంతాల్లో, పల్లెపండుగ ద్వారా 167 ఆవాసాలకు 111.4 కి.మీ. మేర రహదారి సౌకర్యం కల్పించాం.

### పల్లెపండుగ 3.0తో గ్రామీణ ప్రగతికి కొత్త ఊపు

ఈ రోజు ఇక్కడ మనం రాష్ట్ర చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయకత్వంలో, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ అభివృద్ధిని పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లబోతున్నాం. రూ.50 వేల కోట్లతో పల్లెపండుగ, జల జీవన్ మిషన్ - అమరజీవి జలధార వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయబోతున్నాం. ఇందులో రూ.30 వేల కోట్లతో అక్టోబర్ 5న గౌరవ ముఖ్యమంత్రివర్యులుతో కలిసి జల జీవన్ మిషన్ - అమరజీవి జలధార కార్యక్రమం ద్వారా మల్టీ విలేజ్ స్కీమ్, సింగిల్ విలేజ్ స్కీమ్ పనులకు శంకుస్థాపనలు చేయబోతున్నాం. అలాగే రూ.9 వేల కోట్లతో పల్లెపండుగ 1.0, 2.0 కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసి, ఈ రోజు రూ.11,085 కోట్లతో ప్రతిష్టాత్మకంగా పల్లెపండుగ 3.0ను ప్రారంభిస్తున్నాం. ఇందులో భాగంగా 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, మరో 22,500 మినీ గోకులాలు, 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలను అభివృద్ధి చేయబోతున్నాం. అలాగే, 1,000 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు, బస్ షెల్టర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, రచ్చబండలు తదితర అభివృద్ధి పనులను చేపట్టబోతున్నాం.

## బొగ్గు కొనుగోలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

చౌకగా లభించే సింగరేణి బొగ్గును పక్కనపెట్టి, భారీ ధర వెచ్చించి విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంపై కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి బొగ్గు టన్నుకు సుమారు రూ.3,800కే అందుబాటులో ఉండగా, విదేశాల నుంచి దాదాపు రూ.9,000 వెచ్చించి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయని, ఈ అదనపు భారాన్ని రాష్ట్ర ప్రజలపై ఎందుకు మోపుతున్నారని ఆయన ప్రశ్నించారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు నిల్వలు తెలంగాణలో ఉన్నాయనే విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో సింగరేణి సంస్థ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు సైతం బొగ్గును సరఫరా చేసిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సింగరేణి బొగ్గుతోనే టీఎస్ జెన్‌కో నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించిందని వివరించారు. రాష్ట్రంలోనే పుష్కలమైన వనరులు ఉండగా, వాటిని కాదని అధిక ధర చెల్లించి దిగుమతి చేసుకోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

## మేం ట్యాంపరింగ్ చేస్తే 400 సీట్లు వచ్చేవి

## కాంగ్రెస్‌పై ఈటల ఫైర్

ఈవీఎంలను రాజీవ్ గాంధీ హయాంలోనే ప్రవేశపెట్టారని, వీవీప్యాట్‌లను మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈటల గుర్తుచేశారు. ఇదే అంశంపై ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ఉన్నంతవరకు 'కాంగ్రెస్ ముక్త్ భారత్' సాధ్యమేనని ఎద్దేవా చేశారు. "పౌరసత్వానికి ముందే సోనియా గాంధీకి ఓటు ఎలా వచ్చిందో రాహుల్ చెప్పాలని" ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలవలేకే కాంగ్రెస్ పార్టీ లేనిపోని సమస్యలను సృష్టిస్తోందని అర్వింద్ ఆరోపించారు. దేశాన్ని, హిందువులను కించపరచడమే లక్ష్యంగా రాహుల్ పనిచేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేత పదవి నుంచి వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## దేవుడి పేరుతో రాజకీయాలు వద్దు

మొదటిపేజీ తరువాయి

ప్రతి వ్యక్తికి తమ తమ దేవతలపై విశ్వాసం ఉంటుందని, ఇతరుల నమ్మకాలను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమని ఆయన పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ రాజన్న, భద్రాద్రి రాముడు, కొండగట్టు ఆంజనేయ స్వామి సహా అన్ని ఆలయాల పట్ల తనకు గౌరవం, విశ్వాసం ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగతంగా తనకు శివుడు ఆరాధ్య దైవమని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాలను ప్రభుత్వం గౌరవిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.

# సంపాదకీయం

## పంటలపై ఎల్ నినో ప్రభావం!

ఎల్ నినో అంటే ఏమిటో అనుకున్నారు ఈ పేరు వినగానే ప్రజలు. కాని దాని ప్రభావం యావత్ ప్రపంచంపై కనిపిస్తుండడంతో ఎల్ నినో అంటే ఏంటో అర్థం అవుతుంది. నేడు ప్రపంచ వాతావరణ పరిస్థితుల్లో కీలక మార్పులకు కారణమయ్యే ఎల్ నినో ప్రభావం మరింత బలపడుతున్నట్లు తాజా అంచనాలు సూచిస్తున్నాయి. కొలంబియా యూనివర్సిటీకి చెందిన ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ క్లైమేట్ అండ్ సొసైటీ ఈ మధ్య విడుదల చేసిన అంచనా ప్రకారం.. 2026 చివరి నాటికి, 2027 ప్రారంభంలో ఎల్ నినో పరిస్థితులు "చాలా బలమైన" స్థాయిలో కొనసాగవచ్చు. ఈ పరిణామం ఆసియా దేశాలతో పాటు భారత్‌లోనూ వాతావరణ సంబంధిత ప్రమాదాలను పెంచే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఎల్ నినో బలాన్ని అంచనా వేయడానికి ఉపయోగించే ముఖ్యమైన సూచికల్లో నినో 3.4 ఇండెక్స్ ఒకటి. మధ్య, తూర్పు భూమధ్యరేఖ పసిఫిక్ మహాసముద్రంలోని సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలను ఇది సూచిస్తుంది. ఐఆర్ఐ ప్రకారం 2026 సెప్టెంబర్ మధ్య నాటికి నినో 3.4 సూచిక ం3.0 డిగ్రీల సెల్సియస్కు చేరింది. ఆగస్టు నెలలో ఇది ం2.52 డిగ్రీలుగా ఉండగా, సెప్టెంబర్ మధ్య నాటికి మరింత పెరగడం ఎల్ నినో తీవ్రత వేగంగా పెరుగుతున్న సంకేతంగా కనిపిస్తోంది. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే.. ఐఆర్ఐ పరిశీలించిన మొత్తం 22 వాతావరణ నమూనాలు ఎల్ నినో మరింత బలపడే అవకాశాన్ని సూచించాయి. ఇందులో 13 డైనమిక్ మోడళ్లు, 9 స్టాటిస్టికల్ మోడళ్లు ఉన్నాయి. ఈ మోడళ్లన్నీ 2026-27 శీతాకాలంలో ఎల్ నినో "వెరీ స్ట్రాంగ్" స్థాయిలో ఉండొచ్చని అంచనా వేశాయి. కొన్ని మోడళ్లు నినో 3.4 ఉష్ణోగ్రత అసాధారణత ం3.0 డిగ్రీలు లేదా అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశాన్ని కూడా సూచిస్తున్నాయి.ఎల్ నినో పరిస్థితులు 2027లోనూ కొనసాగే అవకాశాలు ఉన్నాయని × పరిశీలించిన మొత్తం 22 వాతావరణ నమూనాలు ఎల్ నినో అంచనా వేస్తోంది. 2026 సెప్టెంబర్ నుంచి 2027 ఫిబ్రవరి వరకు ఎల్ నినో ఉండే అవకాశం 100 శాతంగా ఉందని మోడల్ ఆధారిత అంచనా చెబుతోంది. 2027 మార్చి--మే కాలానికి ఈ అవకాశం 99 శాతంగా, ఏప్రిల్--జూన్ నాటికి 90 శాతంగా ఉండగా, మే--జూలై 2027లో 61 శాతానికి తగ్గుతుంది. అంటే 2027 మధ్య నాటికి ఎల్ నినో బలహీనపడే అవకాశం ఉన్నప్పటికీ, దాని ప్రభావం కొంతకాలం కొనసాగవచ్చని అర్థం. ఇదే సమయంలో ఇండియన్ ఓషన్ డైపోల్ ( పరిస్థితి కూడా భారత వాతావరణానికి కీలకంగా మారనుంది. పరిశీలించిన మొత్తం 22 వాతావరణ నమూనాలు ఎల్ నినో అంచనా ప్రకారం 2026 సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు పాజిటివ్ × పరిస్థితులు బలపడే అవకాశం ఉంది. ఆ తర్వాత 2027 జనవరి నుంచి మార్చి మధ్య తిరిగి తటస్థ పరిస్థితుల వైపు వెళ్లవచ్చని అంచనా. ఎల్ నినో, పాజిటివ్ ఒకేసారి కనిపించడం సాధారణమే అయినప్పటికీ.. ఈ రెండు వాతావరణ వ్యవస్థలు స్వతంత్రంగా కూడా అభివృద్ధి చెందవచ్చని పరిశీలించిన మొత్తం 22 వాతావరణ నమూనాలు ఎల్ నినో స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఏడాది నెలకొన్న 'ఎల్ నినో' ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే రబీ (శీతాకాల) సీజన్‌లో వర్షాధార ప్రాంతాల్లో సాగు సవాలుగా మారే అవకాశముందని, దీనివల్ల దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడొచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన రబీ సీజన్ సన్నద్ధత జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. ఇప్పటికే ముగిసిన ఖరీఫ్ సీజన్ కూడా వర్షాధార ప్రాంతాల్లో తీవ్ర సవాళ్లతో కూడుకుని సాగిందని, అనేక రాష్ట్రాలు విత్తనాలు నాటడం నుంచి పంటను కాపాడుకునే వరకు తీవ్ర ఇబ్బందులు పడ్డాయని గుర్తుచేశారు. అక్టోబర్ నెల నుంచి గోధుమ, ఆవాలు వంటి ప్రధాన రబీ పంటల విత్తే ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో నేలలో అధిక తేమ, మరికొన్ని వర్షాభావ ప్రాంతాల్లో సుదీర్ఘ పొడి వాతావరణం పంటలపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంది. అందువల్ల ఆయా ప్రాంతాలకు తగినట్లుగా వ్యవసాయ వ్యూహాలను మార్చుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. దేశంలో సాధారణంగా 638 లక్షల హెక్టార్లలో రబీ సాగు జరుగుతుంది. ఇందులో సుమారు 300 లక్షల హెక్టార్లలో గోధుమలు, 140 లక్షల హెక్టార్లలో పప్పుధాన్యాలు, 87 లక్షల హెక్టార్లలో నూనెగింజలు మరియు 55 లక్షల హెక్టార్లలో ముతక ధాన్యాలు పండిస్తారు. ధాన్యాల ఉత్పత్తిలో భారత్ స్వయంసమృద్ధి సాధించినప్పటికీ పప్పుధాన్యాలు, నూనెగింజలు, పండ్ల దిగుమతులపై ఇంకా ఆధారపడుతోందని, దీనిని అధిగమించేందుకు 'పంటల వైవిధ్యీకరణ' అనివార్యమని ఆయన అన్నారు. 'ప్రతి చుక్కకూ అధిక పంట' మరియు నేల ఆరోగ్య కార్డుల వంటి సంక్షేమ పథకాలను కేవలం రాయితీల పంపిణీకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో వాటి ఫలితాలను సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. మౌలిక సదుపాయాలలో ఉన్న లోపాలను సరిచేసి రైతుల ఆదాయాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ధాన్యాల ఉత్పత్తిలో భారత్ స్వయంసమృద్ధి సాధించినప్పటికీ పప్పుధాన్యాలు, నూనెగింజలు, పండ్ల దిగుమతులపై ఇంకా ఆధారపడుతోందని, దీనిని అధిగమించేందుకు 'పంటల వైవిధ్యీకరణ' అనివార్యమని ఆయన అన్నారు. 'ప్రతి చుక్కకూ అధిక పంట' మరియు నేల ఆరోగ్య కార్డుల వంటి సంక్షేమ పథకాలను కేవలం రాయితీల పంపిణీకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో వాటి ఫలితాలను సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. మౌలిక సదుపాయాలలో ఉన్న లోపాలను సరిచేసి రైతుల ఆదాయాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఏది ఏమైనా ప్రభావం తగ్గి సమృద్ధిగా వర్షాలు పడాలని అందరూ కోరుకుంటున్నారు. 22ఏ పేరుతోనే పెద్ద మోసం ,మూసి పేరుతో మోసం ,హైడ్రా పెరుటతో మోసం.. ఈ ప్రభుత్వమే మోసాలతో కోరుకున్న ప్రభుత్వం. రైస్ మిల్లరులపై ఇష్టానుసారంగా దాడులు. హైదరాబాదు నుండి సూర్యాపేట మీదుగా బులెట్ ట్రైన్ ను కమిషన్ల పైసలకోసం రూటు మార్చారు. స్కిల్ దేవోలపేమెంట్ యూనివర్సిటీకి వైస్ చా న్సిలర్ ఉండి దండగ. రైతుబంధు,రైతు భీమలేవు సంక్షేమ కార్యక్రమాలు లేవు,అభివృద్ధిలేవు. కేసీఆర్ ఉంటే నే మా బతుకులు బాగుపడుతావాని మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వం ఎలా నడపాలో అవగాహన లేకపోతే తెలుసుకొని ప్రజల అవసరాలు తీర్చు. 97జీవో,22ఏ బంద్ చేసి తెలంగాణ ప్రజల అవసరాలు తీర్చాలని కోరారు.

# మదనపల్లి రాజకీయ తెరపైకి యువకెరటం సిరివేలు చరణ్ కుమార్

- ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఘనమైన ప్రవేశం
- ప్రజాసేవకు పునరంకితమవుతానని స్పష్టం
- కూటమి నేతల సహకారం,ప్రజల ఆశీస్సులతో ముందుకెళ్తానని వెల్లడి






**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ వర్గాల్లో అభ్యర్థుల ఎంపికపై చర్చ కొనసాగుతోంది. ఈ క్రమ ంలో విద్య,క్రీడలు,వ్యాపారం, మీడియా, సామాజిక సేవ వంటి విభిన్న రంగాలతో అనుబంధం ఉన్న సిరివేలు చరణ్ కుమార్ పేరు కూడా రాజకీయ వర్గాల్లో ప్రస్తావనకు వస్తోంది. అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన చరణ్ కుమార్ విద్యాపరంగా బి.కామ్ కంప్యూటర్స్,ఎంబీఏ,ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. వృత్తిపరంగా ఆర్.రాయల్ ఇన్ఫ్రా అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు మేనేజింగ్ డైరెక్టరుగా వ్యవహరిస్తుండటంతో పాటు మీడియా రంగంలో రన్ టీవీ తెలుగు సీఈఓగా,సుమన్ టీవీ అన్నమయ్య జిల్లా బ్రాంచ్ పార్టనర్ గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.

**చురుకుతనం,సమర్థవంతమైన నాయకత్వం ఆయన సొంతం**

చరణ్ కుమార్ వ్యక్తిత్వంలో మరో ముఖ్యమైన కోణం క్రీడా నేపథ్యం. క్రికెట్‌లో అండర్-13,అండర్-16,అండర్-19,అండర్-21 వంటి వివిధ వయో విభాగాల్లో ఆడిన ఆయన రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు కూడా ప్రాతినిధ్యం వహించినట్లు తెలుస్తోంది. చిన్న వయసు నుంచే పోటీ క్రికెట్‌లో కొనసాగడం ద్వారా క్రమశిక్షణ,నిరంతర సాధన,జట్టు సమన్వయం వంటి లక్షణాలను అలవర్చుకున్న నేపథ్యం ఆయనకు ఉంది. క్రీడల నుంచి విద్య వైపు,విద్య నుంచి బ్యాంకింగ్ మరియు వ్యాపార రంగం వైపు,అక్కడి నుంచి మీడియా రంగంలోకి ఆయన ప్రయాణం సాగింది. వివిధ రంగాల్లో పనిచేసిన కారణంగా సమాజంలోని భిన్న వర్గాలతో పరిచయం ఏర్పడటం ఆయన ప్రొఫైల్‌లో ప్రత్యేక అంశ ంగా కనిపిస్తోంది. మీడియా రంగంలో రన్ టీవీ తెలుగు ద్వారా ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, రాజకీయ పరిణామాలపై వీడియో కంటెంట్‌ను రూపొందిస్తూ వస్తున్నారు. ప్రజా సమస్యలను కేవలం వార్తగా చూపించడం కాకుండా వాటిపై చర్చకు అవకాశం కల్పించే విధానంలో కూడా ఆయన మీడియా సంస్థ పనిచేస్తోంది. సుమన్ టీవీ తో అన్నమయ్య జిల్లా పరిధిలో పనిచేసిన అనుభవం కూడా ఆయన మీడియా ప్రయాణంలో మరో ముఖ్యమైన అంశంగా నిలుస్తోంది.

**సమాజసేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర**

రాజకీయంగా చూస్తే,2017లో జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకున్నట్లు, ఆయన బయోడే టాలో పేర్కొన్నారు. అంతకుముందు 2008లో ప్రజారాజ్యం పార్టీ సమయంలో,హైదరాబాద్‌లో బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్నప్పటికీ ,మదనపల్లి నియోజకవర్గానికి వచ్చి,ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవం ఉందని, ఆయన వివరించారు. ప్రజా జీవితంతో ఆయనకు ఉన్న మరో అనుబంధం సామాజిక సేవా కార్యక్రమాలు. ఆర్థికంగా వెనుకబడిన



కుటుంబాలకు సహాయం చేయడం,అనాథ పిల్లలకు మద్దతు ఇవ్వడం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆయన బయోడేటాలో పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో సుమారు 2,000 కిలోల బియ్యంతో పాటు పప్పు,నూనె వంటి నిత్యావసర వస్తువులను అవసరమైన కుటుంబాలకు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం మదనపల్లి మున్సిపల్ చైర్మన్ పదవికి ఆశావహుడిగా చరణ్ కుమార్ పేరు పరిశీలనలో ఉంది. ప్రత్యక్ష రాజకీయ పదవిలో గతంలో పనిచేసిన అనుబ ్వం లేకపోయినప్పటికీ, విద్య,క్రీడలు,వ్యాపారం,మీడియా,సామాజి క సేవ వంటి విభిన్న రంగాల్లో సంపాదించిన అనుభవం,ఆయన ప్రొఫైల్‌లో కనిపించే అంశం. మదనపల్లి వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణానికి మున్సిపల్ నాయకత్వం ఎంపికలో పార్టీలు సాధారణంగా రాజకీయ అనుభవంతో పాటు ప్రజలతో అనుబంధం,పరిపాలనా అవగాహన,స్థానిక సమస్యలపై పరిచయం వంటి అంశాలను కూడా



వరిగణనలోకి తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో చరణ్ కుమార్ అభ్యర్థిత్వంపై రాబోయే రోజుల్లో రాజకీయ వర్గాల్లో మరింత చర్చ జరిగే అవకాశం ఉంది. విద్యావంతమైన నేపథ్యం,క్రికెట్ ద్వారా వచ్చిన క్రమశిక్షణ,వ్యాపార నిర్వహణ అనుభవం,మీడియా ద్వారా ఏర్పడిన ప్రజా పరిచయం,ఈ విభిన్న అంశాలతో కూడిన చరణ్ కుమార్ ప్రొఫైల్ ప్రస్తుతం మదనపల్లి మున్సిపల్ రాజకీయాల్లో పరిశీలనకు వస్తున్న కొత్త తరహా నేపథ్యంలో ప్రజలకు కూడా ఆసక్తికరంగా,ఆశాజనాకంగా కూడా కనిపిస్తోంది. భగవంతుడి దయ,ప్రజల ఆశీస్సులతో తనకు అవకాశం లభిస్తే ప్రజాసేవకు పునరకితమవుతానని ఆయన స్పష్టం చేశారు.

# పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లిన కూటమి నేతలు

## పల్లె పండగ సభ భారీ సక్సెస్

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి





**సిద్ధవటం ప్రజా సీమ**

ఏపీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మరియు యువ నాయకురాలు ఆనం కైవల్యా రెడ్డి నాయకత్వంలో, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు శనివారపు మోహన్ రెడ్డి ప్రజలతో కలిసి 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి భారీగా తరలివెళ్లారు ఆత్మకూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామీణాభివృద్ధి వారోత్సవాలు ' పల్లె పండుగ 3.0' ప్రారంభోత్సవ సభకు ఆత్మకూరు నియోజకవర్గం నుండి అపూర్వ స్పందన లభించింది. గౌరవ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి యువ నాయకురాలు ఆనం కైవల్యా రెడ్డి సమక్షంలో నియోజకవర్గ పరిధిలోని పల్లెలు జనసమీకరణతో కదంతొక్కాయి. ప్రజలతో కలిసి నడిచిన శనివారపు మోహన్ రెడ్డిఈ భారీ తరలింపులో రాష్ట్ర




కార్యదర్శి మరియు ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు అయిన శనివారపు మోహన్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా, ఒక సామాన్య కార్యకర్తలా ఆయన ప్రజలందరినీ సమన్వయం చేస్తూ వారితో కలిసి స్వయంగా ఈ ప్రస్థానంలో ముందుకు సాగారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారి పిలుపును అందుకొని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి ప్రజలు, ఎన్డీఏ కూటమి శ్రేణులు, మహిళలు భారీ సంఖ్యలో వాహనాలలో సభకు బయలుదేరి వెళ్లారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సిమెంట్ రోడ్ల నిర్మాణం మరియు తాగునీటి ప్రాజెక్టుల పూర్తి కోసం రూ.11,085 కోట్లతో ఈ ' పల్లె పండుగ 3.0' కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లాలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రారంభించనుండటంతో జిల్లా అంతటా పండుగ వాతావరణం నెలకొంది.

ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచడమే ధ్యేయంగా మంత్రి ఆనం రామనారాయ రెడ్డి,మార్గదర్శకత్వంలో శనివారపు మోహన్ రెడ్డి ఈ తరలింపు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేశారని స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు ( దశ) సిద్ధవటం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, టీడీపీ రాజంపేట పార్లమెంటరీ కోఆర్డినేటర్ పెగడ హరిప్రసాద్, తదితరులు కూటమి నేతలు భారీ ఎత్తున పాల్గొన్నారు

ప్రజాసీమ

# భాకరాపేట జెడ్పీ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా వంకర సౌజన్య ఏకగ్రీవంగా ఎన్నిక

**సిద్ధవటం ప్రజా సీమ**

భాకరాపేట జెడ్పీ ఉన్నత పాఠశాల చైర్మన్ వంకర సౌజన్య, వైస్ చైర్మన్ గా సొంటా రామయ్య లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయునిరాలు లక్ష్మీ కేశమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ భాకరాపేట జెడ్పీ హైస్కూల్ నందు మంగళవారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక జరిగింది. 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు. వారిలో నుంచి చైర్మన్ వంకర సౌజన్య ను, వైస్ చైర్మన్ సొంటా రామయ్యను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్కూలు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# సీఎం చంద్రబాబు పర్యటనకు ప్రతిష్టాత్మకమైన ఏర్పాట్లు

## - పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అక్టోబర్ 2న మదనపల్లెలో సీఎం నారా చంద్రబాబు నాయుడు,కేంద్రమంత్రి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్,పలువురు ప్రముఖుల రాక నేపథ్యంలో కొండామారిపల్లి హెలిప్యాడ్,బీకే పల్లి కాలనీ సభా ప్రాంగణాల్లో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.వీఐపీ కాన్వాయ్,రూట్ మ్యాప్‌లపై పోలీసు యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రెవిన్యూ ఇతర శాఖల సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి,డీఎస్పీ ఎం.బుచ్చిరాజు,ట్రాఫిక్ సీఐ చాంద్ బాషా,పోలీస్,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు!

**పుంగనూరు ప్రజా సీమ :**

పట్టణంలోని ఎన్ ఎస్ పేట ఉర్దూ స్కూల్ నందు ఏర్పాటుచేసిన అంగన్వాడి ఉత్సవ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు జగదీష్ రాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్రము నుండి వచ్చే స్కీములు అంగన్వాడి లో చదువుకుంటున్న పిల్లలకు చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను కొనుగోలు ద్వారా భారతదేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది విజయ్ కుమారి, పాపులమ్మ, రాధ, గౌరమ్మ, మసూదా మసీన , ఆయేషా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు టీవీఎస్ ప్రసాద్, చంద్రశేఖర్ రాజు, పెద్దమఠం బాబు, రాజా, జెట్టి నాగరాజరాజు ,రమేష్ ,వెంకటేష్, శివ చారి, నారాయణరాజు రామకృష్ తదితరులు పాల్గొన్నారు



# సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం!

**పుంగనూరు ప్రజాసీమ :**

సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం లో భాగంగా పుంగనూరు రూరల్ మండలం, పెద్దతాండ అంగన్వాడీ కేంద్రం నందు అంగన్వాడి మహోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పుంగనూరు రూరల్ మండల అధ్యక్షులు కే శ్రీనివాసులు రెడ్డి. సేవా సంకల్ప అభియాన్ ప్రత్యేక ఆహ్వానితులు యన్నాబత్తుల విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. యన్నాబత్తుల విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి పోషక ఆహార పదార్థాలు అంగన్వాడి పిల్లలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ సుశీల పిల్లలు పాల్గొన్నారు.



# పల్లె పండుగ 3.0తో గ్రామాల అభివృద్ధికి నవశకం

## టీడీపీ రాజంపేట పార్లమెంట్ కోఆర్డినేటర్

## పెగడ హరి ప్రసాద్

**సిద్ధవటం ప్రజా సీమ**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రములో ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమం నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం ఉదయగిరిలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రాజంపేట పార్లమెంటు కోఆర్డినేటర్ పెగడ హరిప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి పనులలో భాగంగా నిర్వహించబోతున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమంతో గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరింత ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గోకులాల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, రైతులు తమ పంటలను మార్కెట్లకు సులభంగా తరలించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.అలాగే, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థతో గ్రామాల్లో పరిశుభ్రత, ప్రజారోగ్యం మెరుగుపడుతుందని, గోకులాల నిర్మాణంతో పశుపోషణకు ప్రోత్సాహం లభించి రైతులకు అదనపు ఆదాయ మార్గాలు ఏర్పడతాయని తెలిపారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా భాగస్వాములైనప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామాన్ని పరిశు భ్రత, మౌలిక వసతులు, వ్యవసాయం, ఉపాధి, విద్య, ఆరోగ్యం వంటి అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పల్లె పండుగ 3.0 గ్రామాల రూపురేఖలను మార్చడంతో పాటు, గ్రామీణ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, అవకాశాలకు నాంది పలుకుతుందని పెగడ హరి ప్రసాద్ పేర్కొన్నారు.




## కడప ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో

# ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ డా. టి. జమున

**కడప, సెప్టెంబర్ 29 (ప్రజాసీమ):**

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "డోంట్ మిస్ ఎ బీట్ -- గుండె స్పందనను నిర్లక్ష్యం చేయవద్దు" అనే సందేశంతో గుండె జబ్బుల ముందస్తు హెచ్చరిక సంకేతాలను గుర్తించడం, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసుపత్రి ప్రిన్సిపాల్ డా. టి. జమున హాజరయ్యారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీల్ కుమార్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. పి. వెంకట హరీష్, కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కార్డియోథొరాసిక్ సర్జరీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. రవీంద్రతో పాటు వైద్యులు, బోధనా సిబ్బంది, సాంకేతిక సిబ్బంది, ఇతర సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం వంటి సమస్యలను నియంత్రించుకోవడం ద్వారా గుండె జబ్బుల ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, ధూమపానం, పొగాకు, నికోటిన్ ఉత్పత్తులకు దూరంగా ఉండటం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని సూచించారు. ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అసాధారణంగా చెమటలు పట్టడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స పొందవచ్చని వివరించారు. "గుండె ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది -- ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని గుండెను కాపాడుకుందాం" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.




# కొల్లం బ్రహ్మానందరెడ్డికి ఘన నివాళి

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట వైకాపా మండల పార్టీ కార్యాలయంలో దివంగత నేత, వైకాపా మాజీ ఇన్చార్జ్, డీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ కొల్లం బ్రహ్మానందరెడ్డి 9వ వర్ధంతి వేడుకలను మంగళవారం నాడు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కొల్లం బ్రహ్మానందరెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ, రైల్వే కోడూరు నియోజకవర్గంతో పాటు పుల్లంపేట మండల ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. వైఎస్సార్ కుటుంబం పట్ల ఎంతో విశ్వాసంతో ఉంటూ, వారి ఆశయాల సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. నియోజకవర్గంలో వైకాపాకు పెద్దదిక్కుగా ఉంటూ, పలుమార్లు శాసనసభ్యులను గెలిపించుకోవడంలో ఆయన చూపిన చొరవ, చేసిన కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడగలం శ్రీనివాసులు, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, పుల్లంపేట మాజీ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ చేనేత విభాగం కన్వీనర్ పార్థసారథి, బూత్ కన్వీనర్ బి.కె. మణి, గారాలుమడుగు సర్పంచ్ పోలి భాస్కర్ రెడ్డి, వైకాపా నాయకులు కసిరెడ్డి నళినికాంత్ రెడ్డి, నన్నయ నాయుడు, వీసం సిద్ధారెడ్డి, అవ్వారు సింగరయ్య, సుధాకర్ రెడ్డి, అనుమల వెంకటేష్ తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.



# హెచ్ఐవి/ఎయిడ్స్‌పై యువతకు అవగాహన అవసరం

## - డీఐఈఓ ఎస్.రవి,దిశా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వేంపల్లి భాస్కర్ స్పష్టం







**మదనపల్లె (ప్రజా సీమ) :**

హెచ్ఐవి/ఎయిడ్స్‌పై యువతకు అవగాహన కల్పించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టడంతో పాటు ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎస్.రవి,దిశా ఉమ్మడి జిల్లాల క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వేంపల్లి భాస్కర్ అన్నారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏపీ శాక్స్ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి సోకకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని,అనుమానం ఉన్నవారు నిర్భయంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు.హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష చూపకుండా వారికి అండగా నిలవాలని కోరారు.క్విజ్ పోటీల విజేతలుజిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి - ప్రభుత్వ జూనియర్ కళాశాల, పుంగనూరు,ద్వితీయ బహుమతి - పీవీసీ జూనియర్ కళాశాల,వాల్మీకిపురం ,తృతీయ బహుమతి - ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మదనపల్లె సాధించాయి.కన్సొలేషన్ బహుమతి - కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల, మదనపల్లెకు లభించింది.విజేతలు రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే.మోహన్ కుమార్,ఆర్ఆర్‌సీ కోఆర్డినేటర్ చంద్రకళ,దిశా సీపీఓ ఆనంద్,ఎన్జీవో ప్రతినిధులు పురుషోత్తం, ఓబులేసు,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ సరే.. సూపర్ సిక్స్ హామీల మాటేమిటి?

## - మిగిలిన హామీలను వెంటనే అమలు చేయాలి
## - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**



పల్లె పండుగ సరే.. సూపర్ సిక్స్ హామీల్లో మిగిలిన హామీల మాటేమిటని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా. నరెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం స్థానిక పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ.. గత సార్వత్రిక ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలను నమ్మి ప్రజలు కూటమి పార్టీలకు ఓట్లు వేసి అధికారాన్ని అప్పగించారన్నారు. అధికారంలోకి వచ్చి 27 నెలలు పూర్తయినా ప్రధాన హామీలు అమలు కాలేదన్నారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి, 19 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 చొప్పున ఆర్థిక సాయం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే సామాజిక పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని, ఇకనైనా సూపర్ సిక్స్‌లో మిగిలిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తులసి రెడ్డి కోరారు. హామీల అమలులో జాప్యం చేయడం సరికాదన్నారు.

# అన్నదాతల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

## - లక్ష కోట్లతో మదనపల్లిలో ఆర్టికల్చర్ హబ్ ఏర్పాటు
## - రైతులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతిని పురస్కరించుకొని మదనపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ తో కలసి పర్యటించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో నేడు బెంగళూరు రోడ్డులోని వ్యవసాయ క్షేత్రంలో రైతులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు వలన రైతులకు కలిగే లాభాలను ఉపయోగాలను వివరించారు,ప్రపంచ స్థాయి ఉద్యానవన యూనివర్సిటీతోపాటు రైతులకు మేలు చేకూర్చేందుకు పరిశోధన కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తుండడం రైతులకు ఎంతో ఉపయోగమన్నారు.రైతులు ఉద్యానవల్ల పంటల వల్ల కలిగే లాభాలను వివరిస్తూ పంటల పెంపకంపై సూచనలు ఇస్తూ ఉద్యానవన పంటల సాగుకు ఉపకారి ఇస్తారని తెలిపారు.అనంతరం రైతులతో కలిసి భోంచేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు నెట్టెం వెంకటేష్,అగ్రికల్చర్ ఏడి నవీన్ కుమార్ రెడ్డి,ఎస్.ఆర్ షంషీర్,ఆర్.జె వెంకటేష్,టౌన్ బ్యాంక్ చైర్మన్ విద్యాసాగర్,మాజీ జెడ్పిటిసి రంగప్ప,చిప్పిలి గురునాథ్,జి.వి నాయుడు,మహేశ్వర్ రెడ్డి,సోమశేఖర్ నాయుడు,శంకర్ నాయుడు,శ్యామలమ్మ,మాజీ సర్పంచ్ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.






# పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలి

## - కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ధృవకుమార్ రెడ్డి
## - ఎంపిడిఓకు వినతిపత్రం

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ధ్రువకుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆ పార్టీ నాయకులతో కలిసి సమస్యల పరిష్కారానికి ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో మురుగు కాల్వలు చెత్తాచెదారంతో నిండిపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తోందని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దోమలు, పందులు, వీధికుక్కల సంచారం పెరిగిందన్నారు. మలేరియా, కలరా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. దసరా పండుగను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పారిశుధ్య పనులను వెంటనే చేపట్టి, మురుగు కాల్వలను శుభ్రం చేయాలని కోరారు. సమస్యను పరిశీలించిన అధికారులు జేసీబీలతో మురుగుకాల్వలను శుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, మండల అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, వేమయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఆంగ్లభాష పాఠ్యపుస్తక రచన

## - ఆదిత్య కళాశాల అధ్యాపకుడి అద్భుత నైపుణ్యం
## - అభినందించిన కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మదనపల్లెకు చెందిన హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం అధ్యాపకులు కె.ఈశ్వర్ రెడ్డి సహ రచయితగా "ఇంగ్లీష్ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్" అనే పాఠ్యపుస్తకం వెలువడింది.స్కైరో ఇంటర్నేషనల్ పబ్లిషర్స్ ద్వారా ప్రచురించబడిన ఈ పుస్తకం ముఖ్యంగా బి.టెక్ మూడవ సంవత్సరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే విధంగా రూపొందించబడింది.పోటీ పరీక్షల్లో అవసరమైన ఆంగ్ల భాషా నైపుణ్యాలు,వ్యాకరణం,పదజాలం,రీడింగ్ కాంప్రహెన్షన్ తదితర అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఇందులో పొందుపరిచారు.ఈ సందర్భంగా పుస్తక రచయిత కె.ఈశ్వర్ రెడ్డిని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు,హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ రెడ్డి అభినందించారు.విద్యార్థుల విద్యా ప్రగతికి,పోటీ పరీక్షల సన్నద్ధతకు ఉపయోగపడే పుస్తకాన్ని రూపొందించినందుకు కె.ఈశ్వర్ రెడ్డిని కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది ప్రశంసించారు.విద్యార్థులు ఇటువంటి పుస్తకాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది.



# 35 శాతం సబ్సిడీతో శనగ విత్తనాలు

## - మండలానికి 1,000 క్వింటాళ్ల కేటాయింపు
## - వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

మండలంలో రైతులకు 35 శాతం సబ్సిడీతో శనగ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి వెల్లడించారు. మండలానికి వెయ్యి క్వింటాళ్ల శనగ విత్తనాలను కేటాయించినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 30 నుంచి పాములూరు, రామిరెడ్డిపల్లి, అలవలపాడు, ముత్తుకూరు, కత్తలూరు రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ ప్రారంభం అవుతుందని, ఎకరాకు 40 కిలోల(రెండు బ్యాగులు)చొప్పున విత్తనాలు అందజేస్తామని, ఐదు ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు గరిష్టంగా 10 బ్యాగులు మాత్రమే ఇస్తామని పేర్కొన్నారు. విత్తనాల గరిష్ట ధర కిలోకు రూ. 90 కాగా, సబ్సిడీ పోను రైతు వాటాగా కిలోకు రూ. 58.50 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. విత్తనాలు అవసరమైన రైతులు భూమి పాస్‌బుక్, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ తదితర వివరాలతో సంబంధిత రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అనంతరం అర్హత మేరకు సబ్సిడీపై శనగ విత్తనాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.



# కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

## - పల్లెపండుగ 3.0తో గ్రామీణాభివృద్ధికి మహా ముందడుగు
## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలిహరిప్రసాద్

**వేంపల్లె ప్రజాసీమ:**



పల్లె పండుగ 3.0తో గ్రామీణాభివృద్ధికి మహా ముందడుగు పడుతోందని, కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలిహరిప్రసాద్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఈ కార్యక్రమాన్ని చేపడుతోందని, గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, పారిశుధ్యం, రైతుల జీవనోపాధి, ప్రజా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. పల్లెపండుగ 3.0 కింద రాష్ట్రవ్యాప్తంగా రూ. 11,085 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సీసీ, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు పాడి రైతులకు మినీ గోకులాలు, ఉద్యాన పంటల అభివృద్ధి, మ్యాజిక్ డ్రెయిన్లు, పంచాయతీ భవనాలు, బస్ షెల్టర్లు వంటి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని గాలి హరిప్రసాద్ అన్నారు.

# ఓబిలి గ్రామ ప్రజా ఆరోగ్యానికె స్పెషల్ ఆఫీసర్ చొరవ

**పెనగలూరు (ప్రజాసీమ )**

ఓబిలి గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు స్పెషల్ ఆఫీసర్ మండల విద్యాశాఖ అధికారి సుబ్బారాయుడు ప్రత్యేక చొరవ చూపుతూ ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గత కొన్ని నెలలుగా గ్రామంలో మురికి కాలువల్లో వ్యర్థాలు మరియు దోమల బెడద పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని తెలుసుకున్న ఆయన మంగళవారం నాడు ఆకస్మికంగా సందర్శించగా విలువెంటనే సమస్యను రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మరియు కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి మరియు వారి సతీమణి ముక్కా వరలక్ష్మి వారి కుమారుడు ముక్కాసాయి వికాస్ రెడ్డి తెలియజేయగా వారి ఆదేశాల మేరకు గ్రామంలోని యువ నాయకుడు సోమేశుల తులసీరామ్ తోట చందులాల్ ఇరువురు స్పందించి స్థానిక గ్రామంలో బీజింగ్ మరియు మురికి వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు చేపట్టారు. కనుక ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ఆరోగ్యానికి సహకరించిన స్పెషల్ ఆఫీసర్ విద్యాశాఖ అధికారి సుబ్బారాయుడికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు యువత పాల్గొనడం జరిగినది.



# సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ పిలుపు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లిలో జరిగే హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ముఖ్య అతిథులుగా హాజరు కాబోతున్నారు.వీరి పర్యటనపై ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి హాజరైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ మాట్లాడుతూ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయ రంగం పురోగతి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.లక్ష కోట్ల భారీవ్యయంతో అతిపెద్ద ప్రాజెక్టును ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు.సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం సర్వతోముకాభివృద్ధి సాధిస్తోందని,సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలుతో ప్రతి ఇంట ఆనందం వెల్లివిరుస్తోందని హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మదనపల్లెలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావేదిక కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీతోపాటు కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల చైర్మన్ గా ఏకగ్రీవ ఎన్నిక

## - చైర్మన్ సిఎస్ ఖాజా హుస్సేన్ కీ పలువురు అభినందనలు
## - పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని వెల్లడి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల చైర్మన్ గా సిఎస్ ఖాజా హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆ పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయుల సమక్షంలో కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆయన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, చైర్మన్ సిఎస్ ఖాజా హుస్సేన్, టిడిపి క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్, నాయకులు జబిబుల్లా లకు శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల బలోపేతానికి కృషి చేస్తానని.. తనపై నమ్మకంతో చైర్మన్ గా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అందుకు సహాయ సహకారాలు అందించిన టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వైస్ చైర్మన్ గా మహబూబ్ చాన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, టిడిపి నాయకులు సాదక్, ఫయాజ్, పీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రీయ పోషణ్ మా-2026పై అవగాహన కార్యక్రమం

## - మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 నేతృత్వం

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ్ మా-2026లో భాగంగా ప్రజలకు పోషకాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని కురబలకోటలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు .ప్రభుత్వ పోషణ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతోపాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నేను సైతం సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది శంకరమ్మ మాట్లాడుతూ,చిన్నారుల శారీరక,మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యమని,వయస్సుకు అనుగుణంగా అవసరమైన పోషక పదార్థాలను అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమతుల్య పోషకాహారం,ప్రోటీన్ సప్లిమెంట్స్,పిల్లలు,గర్భిణులు,బాలింతలకు అవసరమైన పోషక పదార్థాలపై అవగాహన కల్పించారు. రోజువారీ ఆహార ంలో పప్పుధాన్యాలు, ఆకుకూరలు,కూరగాయలు,పండ్లు,పాలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తగిన మోతాదులో తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 ప్రోగ్రాం మేనేజర్ మచ్చా నరసింహాచార్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పోషణ కార్యక్రమాల సందేశాలను గ్రామీణ ప్రజలకు సులభంగా చేరవేయడంలో కమ్యూనిటీ రేడియో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 ప్రోగ్రాం మేనేజర్ మచ్చా నరసింహాచార్యులు ,రేడియో జాకీ,పావని కంచర్ల మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సాంకేతిక అభివృద్ధికి.. ప్రోత్సాహ బహుమతులు పంపిణీ

## - ట్రిపుల్ ఐటీలో ఇన్నోవిఎక్స్ హ్యాకథాన్

## - విజేతలకు నగదు ప్రోత్సాహకం

వేంపల్లె ప్రజాసీమ:

ఆర్జీయూకేటి పరిధిలోని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ విద్యార్థుల్లో సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సాహించేందుకు పూర్వ విద్యార్థులు కలిసి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీలో ఇన్నోవిఎక్స్ హ్యాకథాన్ నిర్వహించారు. దీంట్లో సుమారు 200 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిష్కారాలను రూపొందించేందుకు బృందాలుగా పనిచేశారు. హ్యాకథాన్ లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థుల సాంకేతిక ప్రతిభను, వినూత్న ఆలచన విధానాన్ని డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్, పరిపాలన అధికారి డా.రవికుమార్ లు అభినందిస్తూ సిఎస్సి విభాగానికి చెందిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి విభాగాధిపతి డా.రత్నకుమారి, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.



# హార్సిలీహిల్స్‌లో ఉల్లాసంగా సాగిన కరాటే క్రీడా సంబరాలు

## - ట్రెక్కింగ్,స్విమ్మింగ్, రన్నింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

## - బెల్టులు,సర్టిఫికెట్లు ప్రదానం చేసిన ఏపీ టూరిజం అధికారులు

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్ర ఊటీగా ప్రసిద్ధిగాంచిన హార్సిలీహిల్స్ నందు లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరాటే విద్యార్థులు తమ ప్రతిభతో సందడి చేశారు. అకాడమీ వ్యవస్థాపకులు,కరాటే మాస్టర్ మురళి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమం నందు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ట్రెక్కింగ్,స్విమ్మింగ్,రన్నింగ్‌తోపాటు పలు రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. కరాటే శిక్షణతోపాటు ప్రకృతి ఒడిలో నిర్వహించిన ఈ పోటీలతో చిన్నారుల్లో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం,ఆత్మ విశ్వాసం,క్రమశిక్షణను పెంపొందించాయి. అనంతరం విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీ టూరిజం మేనేజర్ శ్రీధర్,సూపర్వైజర్ రవి పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. బెల్ట్ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు బెల్టులు,సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కరాటే విద్యార్థుల ప్రదర్శనలు,క్రీడా నైపుణ్యాలు పర్యాటకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను చూసిన ఏపీ టూరిజం సిబ్బంది,తల్లి దండ్రులు,పర్యాటకులు వారిని అభినందించారు. విద్యార్థులకు కరాటే శిక్షణతోపాటు క్రీడలు,ప్రకృతితో మమేకం కావడం ద్వారా వారిలో సంపూర్ణ వికాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పోటీలు నిర్వహించామని మాస్టర్ మురళి తెలిపారు.





# చైర్మన్ అభ్యర్థిత్వానికి అవకాశం ఇవ్వండి

## -మంత్రి సవితమ్మను, అబ్జర్వర్ దీపక్ రెడ్డి ని కోరిన జంగరాచెర్ల రామకృష్ణ

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని రాజంపేట నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జంగరాచెర్ల రామకృష్ణ కోరారు. కడపలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా ఇన్‌చార్జి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మను, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ దీపక్ రెడ్డి ని సోమవారం కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. రాజంపేట నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా 15 ఏళ్లుగా సేవలందిస్తున్నానని రామకృష్ణ తెలిపారు. తెలుగుదేశం పార్టీలో 30 ఏళ్లుగా కార్యకర్తగా కొనసాగుతూ పార్టీకి సేవ చేస్తున్నానన్నారు. రాజంపేట పట్టణంలో నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి సుమారు 2,800 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వంలో అవకాశం కల్పించాలని మంత్రి సవితమ్మను, అబ్జర్వర్ దీపక్ రెడ్డి ని కోరినట్లు రామకృష్ణ పేర్కొన్నారు. తనతో పాటు నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన 50 మందికి పైగా మంత్రి సవితమ్మను కలిసి తమ అభ్యర్థనను వివరించినట్లు తెలిపారు.





# మిట్స్‌లో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమం

## - ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు,అధ్యాపకులు





మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు యెన్.ఎస్.ఎస్ విభాగం వారు భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ కేంద్రం -- అన్నమయ్య జిల్లా వారి సహకారంతో మంగళవారం నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా యూత్ ఆఫీసర్ దీపక్ జేమ్స్ హాజరై,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మరియు అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దీపక్ జేమ్స్ మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచి,వారి శక్తి,ప్రతిభను దేశాభివృద్ధికి వినియోగించేలా ప్రోత్సహించడమే నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు .మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశాభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ,తమ సమయం మరియు శక్తిని విద్య,నైపుణ్యాభివృద్ధి, క్రీడలు,పరిశోధన మరియు సామాజిక సేవ వంటి సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లించాలన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో యువత పాత్ర ఎంతో కీలకమని,ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన మరియు మాదకద్రవ్య రహిత యువతే దేశానికి బలమైన పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ స్నేహితులు,కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు మాదకద్ర వ్యాల వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మాదకద్ర వ్యాలకు దూరంగా ఉంటామని,ఇతరులను కూడా మాదకద్రవ్యాల బారిన పడకుండా చైతన్యపరు స్తామని విద్యార్థులు, యెన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వ సంస్థలు ,విద్యాసంస్థలు, విద్యార్థులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడంతోపాటు,వారి ప్రతిభ,సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా నషా ముక్త్ కార్యక్రమంతో జాన పద గీతాలు,నృత్యం, నాటకం,చిత్రలేఖనం,షార్ట్ ఫిల్మ్,వ్యాస రచన వంటి వివిధ పోటీలను నిర్వహించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ చంద్ర,బి.టెక్ మొదటి సంవత్సరం అసిస్టెంట్ డీన్ మరియు యాంటీ ర్యాగింగ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.చంద్ర మోహన్,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ పూజారి రాజేష్,అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ దిగ్విజయం

## - ముఖ్యఅతిథిగా హాజరైన ఏజీఎం ఫణికుమార్

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలో నారాయణ పాఠశాలలో విద్యార్థి ఆధ్వర్యంలోని సమావేశం (స్టూడెంట్ - లెడ్ కాన్ఫరెన్స్ - ఎస్.ఎల్.సి)నారాయణ స్కూల్ ఇ కిడ్స్,ఇ ఛాంప్స్,మదనపల్లె బ్రాంచ్ ఆధ్వర్యంలో విద్యార్థి ఆధ్వర్యంలోని సమావేశం (స్టూడెంట్ - లెడ్ కాన్ఫరెన్స్ - ఎస్.ఎల్.సి) ఎంతో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. విద్యార్థులు తరగతిలో ఇప్పటి వరకు నేర్చుకున్న పాఠ్యాంశాలు,తమ అభ్యాసం,కార్యకలాపాలు మరియు వివిధ నైపుణ్యాలను తల్లిదండ్రులకు స్వయంగా వివరించారు. కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనపై సానుకూలమైన మరియు ప్రశంసనీయమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం,మాట్లాడే నైపుణ్యం,విషయ పరిజ్ఞానం మరియు తమ అభ్యాసాన్ని స్వయంగా వివరించే సామర్థ్యం అభివృద్ధి చెందుతున్నాయని వారు అభినందించారు. ఈ ఎస్.ఎల్.సి కార్యక్రమానికి ఏజీఎం ఫణికుమార్,ఆర్.ఐ ఆర్.ఆంజనేయులు,ప్రిన్సిపాల్ షఫీ,ఇ కిడ్స్ కోఆర్డినేటర్ మంజుల,ఇ ఛాంప్స్ కోఆర్డినేటర్ జ్యోతి,అలాగే ఇ కిడ్స్ ఇ ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్స్ మరియు సంబంధిత తరగతుల ఉపాధ్యాయులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ విలువైన సహకారాన్ని అందించారు. ఈ ఎస్.ఎల్.సిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు,పాఠశాల యాజమాన్యం,సమన్వయకర్తలు,వైస్ ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులందరికీ నారాయణ స్కూల్ ఈ కిడ్స్ అండ్ ఇ ఛాంప్స్,మదనపల్లె బ్రాంచ్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# రాజంపేట మున్సిపాలిటీ టీడీపీ అభ్యర్థిగా పోటీకి సిద్ధం

## డాక్టర్ నవీన్ కుమార్

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా వైద్యుడిగా ప్రజలకు సేవనందిస్తూ, తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతున్న కుటుంబానికి చెందిన డాక్టర్ నవీన్ కుమార్ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో రాజంపేట మున్సిపాలిటీ టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ నేపథ్యంలో, మంగళవారం కడపలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలు దీపక్ రెడ్డిని మరియు భూపేష్ రెడ్డిని డాక్టర్ నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట మున్సిపాలిటీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే, పార్టీ విజయానికి శ్రమిస్తానని మరియు అత్యంత భారీ మెజారిటీతో గెలిపించి పార్టీ అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని వారు తెలిపారు. పార్టీ అవకాశం కల్పిస్తే స్థానిక ప్రజల మద్దతుతో మున్సిపాలిటీని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్‌తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సి. సుధాకర్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం నాయుడు, రూరల్ ప్రెసిడెంట్ రవి నాయుడు, లక్ష్మీనారాయణ, సంజీవరావు, వెంకటేష్, మైనారిటీ నాయకులు గుల్జార్ భాష, వెంకటేశ్వర్లు, శివ నారాయణ చౌదరి, మని బాబు, అంజి బాబు, హరి నరసింహ, దివాకర్, ఉదయ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ముమ్మరంగా ఏర్పాట్లు

## - అధికారులతో కలిసి పర్యవేక్షించిన శ్రీరామ్ చినబాబు

మదనపల్లె (ప్రజా సీమ) :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ రెండవ తేదీ మదనపల్లిలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంగళవారం సీఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్,అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి,టీడీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబులతో కలిసి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పరిశీలించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మదనపల్లె నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు కోరారు.అలాగే ప్రజావేదిక సభకు పెద్దఎత్తున కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తరలిరానున్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రవాణా,ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్,తాగునీరు,ఆహారం తదితర అన్నిరకాల మౌలిక వసతులు సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులకు,నిర్వాహక సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ,బీజేపీ యువ మోర్చా నాయకులు శ్రీకాంత్,పోలీస్ శాఖ,రెవిన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి కమిటీ కృషి చేయండి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబబు

(ప్రజా సీమ):

కృష్ణుని పాలెం ఎంపీపీయుపి స్కూల్ చైర్మన్ గా అమర వెంకటరామయ్య దొర ఏకగ్రీవ ఎన్నిక అయ్యారు ఎన్నికైనకమిటీ సభ్యులకు కన్నబాబు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకై విద్యా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గోకవరం మండలం కృష్ణుని పాలెం ఎంపీపీ యూత్ స్కూల్ అభివృద్ధి కమిటీ కి ఆయన శు భాకాంక్షలు తెలిపారు. మంగళవారం నాడు ప్రధానోపాధ్యాయులు అబ్బులు, ప్రేమ్ కుమార్ ల అధ్యక్షతన నూతన కమిటీని నియమించడం జరిగింది. చైర్మన్ గా అమర వెంకటరామయ్య, వైస్ చైర్మన్ గా తాలాటి శివ బాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్ గా సేనంశెట్టి వెంకట దుర్గాదేవి, మామిడి రాణి,రౌతు దుర్గ భవాని, ఎద్దు లోవ లక్ష్మి, చింతల దేవి,షేక్ మునీషా, పొడుగు దుర్గ, పిసా దుర్గా దేవి, తెలుగు ఆనందరావు, కురుమళ్ళ సంతోషిమాత, మిరప వెంకటలక్ష్మి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ విద్య కమిటీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టాలని అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం సహాయ సహకారాలు మేము అందిస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండిగ బాలాజీ,మలిరెడ్డి శ్రీకృష్ణ, కొంగరపు రాజు, సిద్ధ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# సుప్రీంకోర్టు చర్యలు స్వాగ తించిన సిఆర్ఏఎఫ్ ఫౌండేషన్

(ప్రజా సీమ):

మైనర్లకు సామాజిక మాధ్యమాల్లో చట్టపరమైన రక్షణల కోసం సుప్రీంకోర్టు చర్యను స్వాగతించిన సి ఆర్ ఏ ఎఫ్ చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో బాలల రక్షణ కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సంస్థగా, సామాజిక మాధ్యమ వేదికలు మరియు ఇతర డిజిటల్ మధ్యవర్తులు మైనర్లకు సంబంధించిన భారతీయ చట్టాలను పాటించేలా చట్టబద్ధమైన నిబంధనలను రూపొందించే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సుప్రీంకోర్టు చేసిన సూచనను స్వాగతించింది. ఇందులో భాగంగా, ఇటువంటి వేదికలతో స్వతంత్రంగా ఒప్పందాలు చేసుకోవడానికి 18 సంవత్సరాల వయస్సు పరిమితికి సంబంధించిన నిబంధనను కూడా పరిగణన లోకి తీసుకోవాలని కోర్టు సూచించింది. సామాజిక మాధ్యమాల్లో పిల్లలు గడుపుతున్న సమయం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఆన్‌లైన్ లైంగిక దోపిడీ, గ్రూమింగ్, అక్రమ రవాణా, సెక్స్టార్షన్ మరియు సైబర్ వేధింపులు వంటి ప్రమాదాలకు పిల్లలు గురవుతున్న నేపథ్యంలో, ఈ పరిణామం ఆన్‌లైన్‌లో బాలల రక్షణపై విస్తృత ప్రభావాన్ని చూపగలదని సంస్థ పేర్కొంది. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ -- సి ఆర్ ఏ ఎఫ్ పిల్లలు డిజిటల్ వేదికలను ఉపయోగించే సందర్భంలో మరింత బలమైన రక్షణ చర్యలను కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ( జే ఆర్ సి ) కు భాగస్వామ్య సంస్థగా ఉంది. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ -- సి ఆర్ ఏ ఎఫ్ డైరెక్టర్ డా. పి. ఫ్రాన్సిస్ తంబి. మాట్లాడుతూ, డిజిటల్ వేదికలను భారతీయ చట్టాల పరిధిలో బాధ్యతాయుతంగా వ్యవహరించేలా చేయడంలో సుప్రీంకోర్టు చేసిన ఈ సూచన ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు."నేటి పిల్లలు తమ జీవితంలో గణనీయమైన సమయాన్ని ఆన్‌లైన్‌లో గడుపుతున్నారు. అయితే, అందులో ఉన్న ప్రమాదాలను వారు పూర్తిగా అర్థం చేసుకోకపోవచ్చు. సామాజిక మాధ్యమాలను అధికంగా మరియు పర్య వేక్షణ లేకుండా ఉప యోగించడం వల్ల పిల్లలు గ్రూమింగ్, లైంగిక వేధింపులు మరియు ఇతర రకాల దోపిడీలకు గురయ్యే పరిస్థితులను మేము చూస్తున్నాం. ఈ ప్రమాదాలు కేవలం తెరపైనే పరిమితం కావు. పిల్లలను లక్ష్యంగా చేసుకుని, వారిని ప్రభావితం చేసి, చివరకు లైంగిక దోపిడీ మరియు అక్రమ రవాణాకు సంబంధించిన పరిస్థితుల్లోకి నెట్టే అవకాశం ఉంది. అందుకే డిజిటల్ వేదికలకు మరింత బలమైన రక్షణ చర్యలు మరియు జవాబు దారీతనం అత్యవస రం," అని డైరెక్టర్ అన్నారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ దాఖలు చేసిన పిటిషన్‌లో, ప్రస్తుత చట్టాల ప్రకారం ఇటువంటి ఒప్పం దాలు చట్టబద్ధంగా చెల్లు బాటు కానప్పటికీ, మైనర్లు డిజిటల్ వేదికలపై స్వతంత్రంగా ఖాతాలను సృష్టించి నిర్వహించడానికి అనుమతించబడుతున్న అంశంపై ఆందోళనలు వ్యక్తం చేసింది. దీనిపై కేంద్ర ప్రభు త్వం స్పందిస్తూ, ఈ అంశాన్ని పరిశీలిస్తామని కోర్టుకు తెలిపింది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ దేశవ్యాప్తంగా 782 జిల్లాల్లో సమాజాలు, ప్రభుత్వాలు మరియు చట్ట అమలు సంస్థలతో కలిసి పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల అతిపెద్ద నెట్‌వర్క్‌గా ఉంది.



పిల్లలకు ఎదురయ్యే ముప్పులను, ముఖ్యంగా డిజిటల్ రంగం నుంచి ఉద్భవిస్తున్న ప్రమాదా లను గుర్తించి, వాటిని నివా రించేందుకు ఈ సంస్థ పనిచేస్తోంది.

# పరదేశమ్మ పేట హైస్కూల్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా రాజరాజేశ్వరి ఎన్నిక

(ప్రజా సీమ):

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2026 పాఠశాల యాజ మాన్య కమిటీ చైర్మన్ గా పొన్నాడ రాజరాజేశ్వరి, వైస్ చైర్మన్ గా పట్నాల జ్యోతి మరియు 13మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు అనంతరం ప్రధమ సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధికి తీసుకోవలసిన అంశాలపై చర్చించి తీర్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎస్ ఎస్ వెంకటేశ్వర రావు, కె వెంకట్,కే జ్యోతిర్మయి, ఆర్ వి వి శ్రీనివాసరావు మరియు అధిక సంఖ్యలో తెల్లిదండ్రులు పాల్గొన్నారు




# వయోవృద్ధుల సంక్షేమానికి లిప్రభుత్వం అండ

## ఎమ్మెల్యే వనమాడి

(ప్రజా సీమ):

రోజు రోజుకి వృద్ధుల సంఖ్య రాష్ట్రంలో పెరుగుతుండ డంతో వారికి పింఛను, ఆరోగ్యం, సంక్షేమ రంగాలపై కూటమి ప్రభుత్వం అధికంగా బడ్జెట్లో కేటాయిం పులు చేసిందని కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక జగనాధపురం ఎమ్మెల్యే కొండబాబు కార్యాలయంలో కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఒక్కొక్కరికి రూ.4 వేలు చొప్పున ప్రతినెలా ఒకటో తేదీన ఉదయం 7 గంటలకు లబ్ధిదారుల గృహాలకు వెళ్లి అందజేస్తుందన్నారు. అదేవిధంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధాప్య పింఛన్ పంపిణీకి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. వాటిని అధికారులు పరిశీలిస్తున్నా రని అక్టోబర్ 1 నుండి దశలవారీగా పింఛను మొత్తాన్ని పంపిణీ చేయ నున్నారని ఎమ్మెల్యే కొండ బాబు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్, సభ్యులు చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, ప్రసాద్ నాయుడు తదితరులు ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఉన్నారు.



# లూధరన్ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా శ్రీమతి ముత్యాల సత్య

(ప్రజా సీమ):

ధవలేశ్వరం లూథరన్ హై స్కూల్ లో ధవలేశ్వరం లూథరన్ హై స్కూల్ హెడ్మాస్టర్. శ్రీమతి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని. పేరెంట్స్ అందరు. అలాగే ఈరోజు ఎన్నుకోబడిన చైర్మన్ వైస్ చైర్మన్ అందరూ ఈ స్కూల్ కి అభివృద్ధి కోసం ఉపయోగపడాలని. డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా శ్రీమతి ముత్యాల సత్య ను వైస్ చైర్మన్ గా ఏ రామకృష్ణ ను ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన శ్రీమతి ముత్యాల సత్య మాట్లాడుతూ. స్కూలుకు బాలికల హాజరు ఎక్కువగా ఉండేలా. డ్రాప్ అవుట్ లేకుండా. స్కూలు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. శ్రీమతి వై రోజా రత్న మణి . ఏ రాధాకృష్ణ వేణి. కృష్ణారావు. పి రోజామణి. ఆర్ అనుపమ. డి చంద్రకళ. జి ప్రేమలత.శ్రీ శ్యామలకుమారి కే సాలెం. ఆర్ జాన్ బాబు. టి డేవిడ్ రాజు . పేరెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్.పి.పి.మోడల్ స్కూల్ స్వామి నగర్ నందు విద్యా కమిటీఎన్నిక ఏకగ్రీవం

(ప్రజా సీమ):

ఎ.పి.విద్యాశాఖామంత్రివర్యులు ఆదేశాలు మేరకు విద్యా కమిటీ ఎన్నిక కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం విద్యా కమిటీ ఎన్నిక చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు ఎమ్.పి.పి.మోడల్ స్కూల్ స్వామి నగర్ నందు ఏకగ్రీవం. ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.ఎస్. ఆర్.లక్ష్మీ. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికకాబడిన చలమల శెట్టి బుజ్జమ్మ చైర్మన్గా, చెల్లుబో యిన మహాలక్ష్మి వైస్ చైర్మన్ గా ఎంపికైనారు . వారిచే ముందుగా చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులుచే ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కమిటీ మెంబర్స్ మాట్లాడుతూ మాకు ఈ అవకాశం ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరచడంలో శాయశక్తుల విద్యను పెంపొందించడంలో ప్రభుత్వం సూచించిన పాఠశాల వివిధ కార్యక్రమంలో పారదర్శకంగా మరియు సమగ్రంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన విద్యార్థులు తల్లిదండ్రులు, ఎమ్. పి.పి. మోడల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.



# మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ.

(ప్రజా సీమ):

మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పేర్కొన్నారు. మంగళవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏలేరులో చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటమీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు మంత్రుల లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఏలేరు ప్రాజెక్టులోని మత్స్య సంపదను సృష్టించేందుకు చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా వేలాది కుటుంబాలకు జీవనోపాధి కలుగుతుందన్నారు. అలాగే అత్యధిక పోషక విలువలు కలిగిన ఏలేరు ప్రాజెక్టు చేపలను విక్రయించేందుకు స్థానికంగా ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే జూలై ఆగస్టు నెలలో వేట నిషేధం కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ప్రతి ఒక్క మత్స్యకారుడికి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అలా రిజిస్ట్రేషన్ పొందిన వారికి ప్రభుత్వ నుంచి అమలయ్యే అన్ని పథకాలతో పాటు జీవిత బీమా, ప్రమాద బీమా, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి వాటికి అర్హులవుతారు అన్నారు. వేట సమయంలో ప్రమాదానికి గురై అంగ వైకల్యం ఏర్పడిన ప్రాణాలు కోల్పోయిన 75 వేల నుంచి పది లక్షల వరకు భీమా సౌకర్యం కలుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ ద్వారా మత్స్యకారు లకు మరో బూట్లు వాహ నాలు వంటివి అందించడం జరుగుతుంద న్నారు. గత ఏడాది వేట నుంచి ప్రభుత్వం నుంచి 400 కుటుంబాలకు ఆహార ధాన్యాలను అందించి సహాయపడ్డామన్నారు. ప్రధానంగా ఏలేరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు. అలాగే ఏలేరు ప్రాజెక్టు యొక్క పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు ఆస్వాదించేలా సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏలేరు ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోనసీమ జిల్లా నుంచి మత్స్యశాఖ అధికారులు 18 లక్షల చేప పిల్లలను, కాకినాడ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో తయారుచేసిన 20వేలక్షల చాప పిల్లలను ఏలేరు ప్రాజెక్టులో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జ్యోతుల పెదబాబు, అలమండ చలమయ్య, మూదీ నారా యణస్వామి, బుదిరెడ్డి గోపాలకృష్ణ లతోపాటు ఏలేరు మత్స్యశాఖ అధి కారులు తదితరులు పాల్గొన్నారు.



